
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. యెహోషువ - క్రొత్త నాయకుడు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్ధాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   యెహోషువ - క్రొత్త నాయకుడు

## ద్వితీ. 31- 34 యెహోషువ 1వ అధ్యాయము

**ఉద్దేశము**: అప్పగింపబడిన నూతన బాధ్యతల కొరకు దేవుడు యెహోషువను సిద్ధపరచి, శిక్షణ ఇచ్చాడు అని అని బోధించుట.

**ముఖ్యాంశము**: ఏదైనా క్రొత్త ఉద్యోగములో లేదా పనిలో చేరినప్పుడు దానిని గురించిన శిక్షణ పొందడం ప్రతి ఒక్కరికి అవసరం. ఆ తరువాత వారు ఆ పనిని నైపుణ్యంతో చేయగలరు. డాక్టర్లు, నర్సులు, మెకానిక్ లు,ఇటుక పని చేసేవారు ఎవరైనా సరే తమ పనిని గురించిన మెళకువల కోసం, నిపుణత కోసం శిక్షణ తీసుకోవాలి. స్కూల్ లో ఎవరూ అకస్మాత్తుగా హెడ్ మాస్టర్ కాలేరు. ముందుగా టీచర్ వలె పనిచేసి, అనుభవం పొందిన తరువాత మాత్రమే హెడ్ మాస్టర్ గా నియమించబడ గలరు. స్కూల్ కి సంబంధించిన అన్ని విషయాలలో నైపుణ్యం కలిగిన వారే ఆ పదవిలో ఉండగలరు. అంతే కాకుండా స్కూల్ కి సంబంధించిన అన్ని విషయాలకు వారు బాధ్యత వహించగలగాలి. అంతేకాక టీచర్స్ అందరికీ అవసరమైన సలహాలు కూడా ఇవ్వగలగాలి.

ఒక ముఖ్యమైన పని కొరకు ఎన్నుకొనబడిన ఒక వ్యక్తిని గురించి మనము చూడబోతున్నాము. మంచి శిక్షణ, అనుభవము ఉన్నందు వలన అటువంటి పనులు చేయగల సామర్థ్యం ఉన్నవాడు, ఆ వ్యక్తి యెహోషువ. తన ప్రజలైన ఇశ్రాయెలీయులకు క్రొత్త నాయకునిగా యెహోషువను ప్రభువు ఎన్నుకున్నాడు.

**నేపధ్యము**: ఈ రోజు క్రొత్త పాఠములను మనము ప్రారంభించబోతున్నాము. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెరనుండి విడిపించి అరణ్య మార్గం గుండా వారిని కనాను దేశము సమీపానికి నడిపించిన విషయం మీకు గుర్తుంది కదా! దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశములోనికి వారు అడుగు పెట్టబోతున్నారు. కొన్ని వందల సంవత్సరాల క్రిందట ఇశ్రాయేలీయుల పితరుడైన అబ్రాహాముకు ప్రభువు వాగ్దానము చేసిన కనాను దేశములో వారు ప్రవేశించే సమయము వచ్చింది. మోషే వృద్ధుడు మరియు దేవుని మాట చొప్పున వాగ్దాన దేశము లోకి ప్రవేశించలేడు గనుక దేవుడు మోషే స్థానములో యెహోషువను నాయకుడిగా చేసాడు. మోషే వాగ్దాన దేశములో ప్రవే శించలేక పోయినప్పటికీ దేవుడు ఒక పర్వత శిఖరము మీద నుండి ఇశ్రాయేలీయులు నివసించబోయే కనాను దేశమును మోషేకు చూపించాడు. యెహోషువ దేవుని ప్రజలను కనాను దేశము లోనికి నడిపించాడు.

యెహోషువ మంచివాడు ప్రభువును ప్రేమించినవాడు. నాయకుడిగా ఉండే వ్యక్తి మంచి సైనికుడు, పరిపాలించేవాడు మరియు దేవునిపై విశ్వాసము గల వాడై ఉండాలి. అతడు ఏ విధముగా తనకు అప్పగించబడిన పని నిమిత్తము శిక్షణ పొంది, సిద్ధపాటు కలిగి ఉన్నాడో చూద్దాం.

**యెహోషువ - సైనికుడు (నిర్గమ17:8-16)**: ఇశ్రాయేలీయుల నాయకుడైన యెహోషువ సైన్యాన్ని కూడా నడిపించవలసిన వాడైయున్నాడు. కనాను దేశమును జయించి స్వాధీన పరచుకొనుట కష్టమైన విషయము. యెహోషువ మంచి యుద్ధ నేర్పరి అని మనకు ఎలా తెలుసు? ఒకసారి అమాలేకీయులు ఇశ్రాయేలీయులపై యుద్ధానికి వచ్చారు. అప్పుడు యెహోషువ మనుష్యులను ఏర్పరచుకొని అమాలేకీయులతో యుద్ధము చేసి వారిపై విజయము సాధించాడు. ప్రభువు తమకు తోడుగా ఉండి విజయము కలుగ జేసాడు అని యెహోషువ గ్రహించగలిగాడు.

మోషే ప్రార్ధనలు కూడా తమ విజయానికి కారణము అని యెహోషువకు తెలుసు. యుద్ధము జరుగుతున్న సమయములో మోషే కొండ మీద నుండి అమాలేకీయులపై విజయము కొరకు ప్రార్ధించాడు. అది యెహోషువకు మరువలేని ఒక గొప్ప దినము. ప్రభువు ఇక ముందు జరగబోయే యుద్ధాలన్నింటిలో కూడా తనకు తోడుగా ఉంటాడు అని యెహోషువ గ్రహించాడు. యెహోషువ గొప్ప సైన్యమును నడిపించగల సమర్ధుడు అని మనము అర్థము చేసి కొనవచ్చు .

**యెహోషువ - అధికారి (నిర్గమ 24:12-13; 32:17; 33:11)**: ప్రభువు పది ఆజ్ఞలను తీసుకొనుటకు కొండ

మీదికి రమ్మని మోషేను పిలిచాడు. అప్పుడు మోషేతో పాటు అతని పరిచారకుడైన యెహోషువ కూడా వెళ్ళాడు. వారు పాళెమునకు తిరిగి వచ్చినప్పుడు ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేసుకొని ఆరాధించసాగారు. అప్పుడు మోషే కోపముతో తన చేతిలోని పది ఆజ్ఞలు గల పలుకలను పగులగొట్టాడు. అప్పుడు దేవుడు వారిలో కొందరిని శిక్షించి,మోషే ద్వారా తన కట్టడలను వారికి వివరించాడు. ఈ సంఘటనలు అన్నింటిలో యెహోషువ మోషే తో కలసి ఉన్నాడు. యెహోషువ మోషే పరిచారకుడు లేదా సహాయకుడు అని బైబిల్ లో వ్రాయబడింది (నిర్గమ 33:11). మోషే తో కలిసి ఉన్నయెహోషువ నాయకుడిగా ఉండుటకు అన్ని విధాలుగా సరి అయిన వాడు అని మనము గ్రహించవచ్చు.

యెహోషువ - విశ్వాసం గలవాడు (సంఖ్యా. 14:6-10) యెహోషువ సైన్యములను నడిపించగల వాడు, మంచి నాయకుడు అని మనము చూసాము. కానీ ఇశ్రాయేలీయులను వాగ్దాన దేశములోనికి నడిపించడానికి ముఖ్యమైనది ప్రభువు నందు నమ్మకము. దానిని విశ్వాసము అంటాము. ఆ దేశమును స్వాధీనపరచుకొనుట ఎంతో కష్టమైన పని. అటువంటి సమయములో నిరాశ కరమైన సమయాలలో ప్రభువు సహాయము ఎంతో అవసరం. యెహోషువ తనంతట తాను ఆ పనులు చేయలేడు. యెహోషువ దేవుని యందు గొప్ప విశ్వాసం గలిగినవాడు. మోషే వేగు చూచుటకు పంపించిన 12 మందిలో యెహోషువ ఒకడు. తిరిగి వచ్చిన వారిలో 10 మంది అక్కడ నివసించువారు బలవంతులు గనుక ఆ దేశమును స్వాధీనపరచుకొనలేము అని చెప్పారు. యెహోషువ, కాలేబు మాత్రమే అది మంచి ప్రదేశము అని, దేవుడు తమకు తోడుగా ఉన్నాడు గనుక దానిని స్వాధీనపరచుకొనగలము అని చెప్పారు. యెహోషువ దేవుని యందు విశ్వాసము గలవాడై వాగ్దాన దేశమునకు వెళ్లుదమని ప్రజలను ప్రోత్సహించి ధైర్య పరిచాడు. దీనిని బట్టి యెహోషువ విశ్వాసము గొప్పది అని, అతడు దేవుని మహా శక్తి యందు నమ్మకము గలవాడని మనము అర్థం చేసికొనవచ్చు.

**దేవుడు యెహోషువకు ఆజ్ఞాపించుట (యెహోషువ 1:1-9)**: యెహోషువ ధైర్యముగల సైనికుడు, మోషేకు పరిచారకుడు, అన్నింటిని మించి గొప్ప విశ్వాసం గలవాడు అని దేవునికి తెలుసు. అందుకే యెహోషువను పిలిచి మోషే స్థానాన్ని అప్పగించాడు. మోషే ఎంతో గొప్ప నాయకుడు కనుక అతని స్థానాన్ని తీసుకోవడం యెహోషువకు ఎంతో కష్టంగా అనిపించి ఉండవచ్చు. కాని ప్రభువు యెహోషువను ధైర్య పరచాడు. దేవుడు యెహోషువతో -

“నా సేవకుడైన మోషే మృతినొందెను కాబట్టి నీవు లేచి నీవును ఈ జనులందరును ఈ యొర్దాను దాటి నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చుచున్న దేశమునకు వెళ్లుడి. నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టిన ప్రతి స్థలమును మీకు ఇచ్చుచున్నాను. నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడైయుందును” అని చెప్పాడు. భూమ్యాకాశములను సృష్టించిన సృష్టికర్త ప్రభువు అని యెహోషువకు తెలుసు. ఐగుప్తులో, అరణ్య మార్గములో దేవుడు చేసిన మహత్కార్యములను యెహోషువ మరిచిపోలేదు. ప్రభువు ఎటువంటి కార్యములనైనా చేయగలడు అని అర్థం చేసుకున్నాడు. తనకు ధైర్యంగా ఉండమని దేవుడు చెప్పాడు గనుక తప్పక తనతో కూడా ఆయన ఉంటాడు అని నమ్మాడు. దేవుడు మనకు అప్పగించిన పనులను చేయుటలో తప్పక మనతో ఉండి సహాయం చేస్తాడు అని విశ్వసించాలి. తమ సైన్యముతో కూడా దేవుడు ఉండి కనాను దేశమును జయించి స్వాధీనపరచుకుని నివసించడానికి సహాయకుడై ఉంటాడు అని యెహోషువ నమ్మ గలిగాడు. దేవుని వాక్యము ప్రతిదినము ధ్యానించి దానికి లోబడి జీవించాలి అని దేవుడు యెహోషువకు ఆజ్ఞా పించాడు. అలా చేసిన యెడల యెహోషువ తన తన మార్గమును వర్ధిల్ల చేసుకుని చక్కగా ప్రవర్తించవచ్చు అని దేవుడు చెప్పాడు. దేవుడు యెహోషువకు తోడుగా ఉండి, ఇశ్రాయేలీయులను వాగ్దాన దేశమునకు నడిపించిన విషయాలను గూర్చి తరువాతి పాఠాలలో తెలుసుకుందాము.

**సందేశము**: యెహోషువ ప్రత్యేకమైన వ్యక్తి. ఇశ్రాయేలీయులకు నాయకునిగా మోషే స్థానములో దేవుడు యెహోషువను నియమించాడు. అతడు సైన్యములను నడిపించగల వాడుగా, మంచి అధికారిగా, ప్రభువు నందు గొప్ప విశ్వాసం గలవాడుగా శిక్షణ పొందాడు. యెహోషువ దివారాత్రులు దేవుని వాక్యమును ధ్యానించి వాటి చొప్పున నడవాలని దేవుడు ఆజ్ఞాపించాడు. యెహోషువ యొక్క విజయములకు ముఖ్యమైన ఆధారం దేవుడు( యెహోషువ 1: 7- 9)

**అన్వయింపు**: చిన్న వయస్సులో తమలోని తలాంతులను వాడినటువంటి వ్యక్తులను పెద్దవారైన తరువాత దేవుడు తన పని కోసం వాడుకున్నట్లు బైబిల్ లో చదువగలము. చిన్నతనము నుండి గొర్రెలను మేపిన దావీదును తన ప్రజల మీద రాజుగా దేవుడు నియమించాడు( 2 వ సమూయేలు 5:2). అతడు తన సితారాను వాయించి పాటలు వ్రాశాడు. పెద్దవాడైన తరువాత రాజు గా ఉంటూ కీర్తనలు వ్రాసి దేవుని స్తుతించేవాడు.

దేవుడు మనకు ఇచ్చిన తలాంతులను మనము పెద్ద వారమైనప్పుడు ఆయన కొరకు ఉపయోగించాలి అని దేవుడు కోరుకుంటాడు. మనము క్రైస్తవులుగా మారినప్పుడు మాత్రమే ఆ విధముగా చేయగలము. ఆయన మన పాపములను క్షమించి మనలను తన వారసులుగా చేసుకుంటాడు అని మనము విశ్వసించాలి. అప్పుడు మాత్రమే మన తలాంతులతో దేవుని సేవించ గలము. ప్రతి పనిని ప్రార్ధనా పూర్వకంగా దేవుని మహిమ కొరకు చేయగలము. మనలో ఉన్న తలాంతులను దేవుడు తన పని కొరకు వాడుకొనగలడు.

**ఉదాహరణ**: శ్రావ్య ప్రభువును చిన్నతనము నుండి ఎంతగానో ప్రేమించేది. తాను పెద్దగా అయిన తరువాత డాక్టర్ కావాలని ఎంతో ఆశ పడేది. స్కూల్ లో తన స్నేహితులకు దెబ్బలు తగిలినప్పుడు వారి గాయాలు కడిగి తుడిచి మందు వేసేది. స్కూల్ లో ఎంతో కష్టపడి చదివేది. అదే సమయంలో సండే స్కూల్ లో దేవుని గురించి ఎన్నో విషయాలు నేర్చుకునేది. తరువాత డాక్టర్ కోర్స్ లో సీటు సంపాదించు కొని తన కోర్సు పూర్తి చేసుకొంది. ఉత్తర భారత దేశములో మిషనరీ డాక్టరుగా పేద ప్రజల మధ్య పని చేయడానికి శ్రావ్య నిర్ణయించుకొంది. డాక్టర్ గా అక్కడ రోగులకు వైద్యం చేస్తూ వారిని బాగుచేసేది. అదే విధముగా పాపములు క్షమించి పరలోకమునకు తీసికొని వెళ్లగలిగిన ప్రభువు ప్రేమను గురించి వారికి భోదించేది. శ్రావ్య తన జీవితాన్ని గురించి ఆలోచించినప్పుడు చిన్ననాటి నుండి స్కూల్ లో స్నేహితులకు చేసిన సహాయము, సండే స్కూల్ లో నేర్చుకొన్న విషయాలు తనకు గొప్ప శిక్షణగా పని చేసాయి అని గ్రహించింది.


మనము చిన్నవారముగా ఉన్నప్పుడే ప్రభువును విశ్వసించుట ఎంతో ముఖ్యం. దావీదు బాలుడిగా ఉన్నప్పుడే దేవునియందు విస్వసము గలవాడై సింహాన్ని చంపాడు. కొంచెము పెద్దవాడై యౌవనస్థుడిగా ఉన్నప్పుడు గొల్యాతును చంపగలిగాడు. ఇంకను పెద్దవాడైన తరువాత దేవుని ప్రజల మీద రాజుగా నియమించబడి ఎన్నో గొప్ప కార్యాలు చేసాడు. మనము చిన్న వయస్సులోనే బైబిల్ చదివి ప్రార్ధించి సండే స్కూల్ కి వెళ్ళడానికి అలవాటు చేసికొన్నప్పుడు పెద్దవారమైనప్పుడు మన విశ్వాసములో ఎంతో స్థిరంగా ఉండగలము. క్రైస్తవులు తమ తలాంతులను తన పని కోసం వాడాలి అని ప్రభువు కోరుకుంటున్నాడు .

నీకు తోడై ఉండెదను అని ప్రభువు యెహోషువకు వాగ్దానం చేసినట్లుగానే ఆయనయందు విశ్వాసముంచిన యెడల మనకు కూడా తప్పక తోడై యుంటాడు.

**కంఠతవాక్యము**: నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము. దిగులుపడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడు నీకు తోడై యుండును (యెహోషువ 1:9)

# కొత్త నాయకుడు యెహోషువా

"నిబ్బరముగలిగి ధైర్యముగా
నుండుము ..... నీ దేవుడైన
యెహోవా నీకు తోడైయుండును."
యెహోషువా అధ్యా. 1 వ.9




ఇశ్రాయేలీయులను వాగ్దాన దేశంలోకి
నడిపించడానికి దేవుడు
యెహోషువను ఎన్నుకున్నాడు.

# కొత్త నాయకుడు యెహోషువా

"నిబ్బరముగలిగి ధైర్యముగా
నుండుము ..... నీ దేవుడైన
యెహోవా నీకు తోడైయుండును."
యెహోషువా అధ్యా. 1 వ.9





యెహోషువను ఇక్కడ
పెట్టి పిన్ను కొట్టండి

ఇశ్రాయేలీయులను వాగ్దాన దేశంలోకి
నడిపించడానికి దేవుడు
యెహోషువను ఎన్నుకున్నాడు.

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శ | ప | య | భ | శ | భి | ఛ | బా | షా | ను | భి | ఉ | ప | ఏ | ప | శ | భి | ప |
| మ | ప | వా | ప | హె | ఋ | రూ | బే | నీ | యు | లు | న్న | ఋ | ఆ | ఘ | ఆ | ఆ | ఆ |
| న | భ | గ్దా | య | ర్మో | ఋ | ఏ | ఋ | ఛ | త | భి | త | ఘ | త | ఛ | ఋ | య | భ |
| ష్షే | ఛ | న | ఆ | ను | భి | గా | ఏ | ఢ | ఘ | త | దే | ఘ | భ | ప | ఆ | ఋ | ఢ |
| ఢ | శ | దే | శ | ఛ | ఏ | దీ | ని | సీ | ర | య | హు | ఆ | ఘ | భి | య | ఆ | ఆ |
| త | భ | శ | ఏ | శ | ఋ | యు | బం | హో | ఏ | ర | లు | భ | ర | భి | ప | ఏ | ఛ |
| ఆ | ఛ | ము | త | ఆ | ఋ | లు | ధ | ను | భ | ర | ఛ | ఘ | గి | శ | ఛ | య | ఢ |
| త | య | ప | త | ఘ | ఏ | భ | న | ఇ | త | ఋ | ఏ | ఋ | లా | భి | శ | భి | ఋ |
| ఋ | భ | భ | ఛ | త | పి | శ | ఘ | ను | ఢ | శ | యూ | ఋ | దు | ఛ | ఋ | ఏ | శ |
| అ | ప | ధ | ఘ | ఘ | స్గా | ఏ | శ | ప | య | ఢ | ఫ్ర | ఏ | ఆ | యొ | ఘ | ప | ఆ |
| మో | ర | ర్మ | ర | ప | ఘ | ప | ఋ | మం | భ | అ | టీ | ఏ | ఏ | ర్దా | ఢ | భ | య |
| రీ | ప | శా | ఋ | య | శ | ఋ | ర | చ | ఋ | ర్నో | సు | ప | భి | ను | త | ఋ | ఢ |
| యు | ఛ | స్త్ర | య | శ | య | ఢ | య | ము | ప | ను | ఏ | భ | ర | శ | శ | ఋ | శ |
| లు | ర | గ్రం | ఘ | శ | భి | య | ప | ఢ | ఛ | ఆ | యె | హో | షు | వ | య | ఆ | ఛ |
| భ | ఛ | ధ | ఛ | శ | త | ర | ఏ | భ | ఛ | ర | ఆ | త | ఆ | ఋ | మో | య | ఘ |
| ఋ | ఘ | ము | భి | ప | భ | య | ఏ | త | ఘ | ఋ | ఏ | ఢ | య | ఋ | షే | ఛ | శ |
| ఛ | ఛ | ర | త | శ | భి | భి | య | ఋ | శ | ఆ | ఋ | ఏ | ప | భి | త | ఢ | భి |
| ఆ | య | భ | ఢ | ప | ర | త | ఘ | ప | ఆ | భి | భ | ఏ | ర | ఢ | ఘ | య | త |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. బాషాను
2. సీహోను
3. అమోరీయులు
4. యొర్దాను
5. అర్నోను
6. హెర్మోను
7. గిలాదు
8. మోషే
9. యెహోషువ
10. ఇనుపమంచము
11. ఉన్నతదేహులు
12. రూబేనీయులు
13. గాదీయులు
14. మనష్షే
15. పిస్గా
16. వాగ్దానదేశము
17. యూఫ్రటీసు
18. ధర్మశాస్త్రగ్రంథము
19. నిబంధన